
# ఆ క్షణం చాలు!

కోరం రాజబాబు

"ఎందుకు నన్నిలా అశాంతికి గురిచేస్తున్నారు? నా కోసమే ఇదంతా చేస్తున్నానని మురిసిపోతున్నారా?" అప్పుడే లోపలకొచ్చిన ప్రభాకర్‌ని ఆవేశంగా ప్రశ్నించింది కావేరి.

"నీ కోసమేనని నువ్వెందు కనుకుంటున్నావ్? నా వ్యాపారం రీత్యా అలా తిరగడం నాకు అలవాటే! ఇదివరకు నే నొక్కడినే ... ఇప్పుడు నువ్వొచ్చావ్! అంతే తేడా!"



"మీ రలా అంటారని తెలుసు. మీ మనసులో ఏముందో కూడా తెలుసు!"

"పోనీ ఏముందో చెప్పు!"

"చెప్పకపోయినా మీ కర్థం కాదని నేననుకోను."

"బాగుంది, నువ్వేదేదో ఊహించుకుని మాట్లాడితే, నా కెలా తెలుస్తుంది?"

"మీరు చాలా తెలివిగా మాట్లాడుతున్నారు."

"నేనలా అనుకోవడంలేదు."

కావేరికి అసహనంగా, అవమానంగా ఉంది. ఏమిటితను? ఏమీ పట్టనట్టు ఉంటూ పట్టుకోసం ప్రయత్నిస్తున్నట్టు కనిపిస్తాడు? కూల్‌గా ఉంటూనే మెస్మరైజ్ చేస్తున్నాడు?

ప్రభాకర్ గురించి ఎంత ఆలోచించినా ఆమెకర్థం కాలేదు. అతనెక్కడా తన భావాలను ప్రదర్శించడంలేదు. ఎంత వేధించినా ప్రశాంతంగా ఉంటున్నాడే తప్ప బయటపడటంలేదు. ఏమైనా సరే ... అతని దారిలోకి వెళ్లకూడదు! తనకు తాను సర్ది చెప్పుకునేసరికి కావేరి మనసు కొంచెం తేలికయింది.

"అనవసరంగా ఆలోచిస్తున్నట్టున్నావ్ కావేరీ! రేపే తిరిగి వెళ్లిపోతున్నది. నువ్వేమన్నా పర్చేజ్ చేసుకోవాలంటే ఈ రోజే వెళ్లు. నువ్వేమీ ఇబ్బంది పడనవసరం లేదు. జస్ట్ ... నీ కూడా ఉంటానంతే!" బోల్డ్‌గా చెప్పాడు ప్రభాకర్.

"నాకలాంటి కోరికలేమీ లేవు. మనం తిరిగి వెళ్లిపోతే చాలు!"

"నువ్వు నీ ఇష్టాలను వదులుకుంటున్నావేమో!"

"అదంతా మీకనవసరం! నే నెలా బతకాలో నాకు తెలుసు. మీ ఇంట్రవెన్షన్ లేకుండా ఉంటే నేను సంతోషిస్తాను!"

"సరే, వెళ్లి స్నానం చెయ్యి. లంచ్ రూమ్‌కే వస్తుంది. తిన్న తర్వాత సాయంత్రం వరకూ ఎలా గడపాలో నిర్ణయించుకుందువుగాని!"

వాళ్లున్నది గోవా బీచ్‌ను ఆనుకునున్న విశాలమైన కాటేజ్‌లో. వచ్చి రెండురోజులైంది. ఇద్దరూ భార్యాభర్తలే. అయినా వాళ్లమధ్య ఎమోషనల్ ఫీలింగ్స్ కానీ, మూడ్స్ కానీ లేవు. కంపేనియన్‌షిప్ అసలే లేదు. అలా లేకపోవడానికి కారణం వాళ్లేమీ వయసు మళ్లిన దంపతులు కాదు. పెళ్లయి రెండు నెలలే అయింది. ఈ రెండు నెలల్లో ఊటీ, కొడైకెనాల్ తిరిగొచ్చారు. విచిత్రంగా అనిపించినా అది నిజం.

***

"నీ కోసం ఈ గది ప్రత్యేకంగా డెకరేట్ చేయించాను. నీకు అడ్డు చెప్పేవాళ్లు, నీ మనసును అడ్డుకునేవాళ్లు ఎవ్వరూ ఉండరు!" గోవా నుండి తిరిగొచ్చినరోజే కావేరితో చెప్పాడు ప్రభాకర్.

కావేరి మౌనంగా విన్నది తప్ప రెస్పాండ్ కాలేదు.

"మరో విషయం కావేరీ ... నేను బిజినెస్ మీద ఊళ్లు తిరుగుతాను. నా గురించి ఆలోచిస్తావని, నా కోసం ఎదురు చూస్తావని కాదు ... కనీసం నేను లేనప్పుడు 'నీ' గురించి ఆలోచిస్తావని! నీ మనసులో ఉన్న బాడ్ ఫీలింగ్స్ పోవాలి కావేరీ! నేను కల్పించిన ఈ ఏకాంతం నీకు హెల్ప్ చేయవచ్చు కూడా... ప్రయత్నించు!" కూల్‌గా చెప్పాడు ప్రభాకర్.

***

కొన్ని రోజుల తర్వాత ...

"కావేరీ! నీతో మాట్లాడాలి, నీ గదిలోకి రావచ్చా?"

"ఇది మీ ఇల్లు. అందుకు నా పర్మిషన్ ఎందుకు? ఎలాగూ వచ్చారుగా, విషయమేమిటో చెప్పండి!"

"శ్రీధర్ గురించి నాకు తెలుసు"- ప్రభాకర్ సూటిగా ఆమె కళ్లల్లోకి చూస్తూ చెప్పాడు.

"ఆ విషయం నాకెందుకు చెబుతున్నట్టు?" చికాకుగా అందామె.

"అతను స్టేట్స్‌లో మరో అమ్మాయిని పెళ్లి చేసుకోబోతున్నాడు."

"అలాగని మీకు చెప్పాడా?"

"నువ్వు నమ్ముతావని కాదు. నాకు తెలిసిన విషయం చెప్పాను. నీకు విస్మయం కలిగించే మరో విషయం చెప్పనా?"

"ఏమిటో అది...!" వ్యంగ్యంగా అందామె.

"మన పెళ్లి జరిగేనాటికే అతను, స్టేట్స్‌లో ఉన్న అమ్మాయితో ఎంగేజ్‌మెంట్ ఫిక్స్ చేసుకున్నాడు. అందుకే అతను స్టేట్స్ వెళ్లింది. నిన్ను మోసం చేశాడని కాదు ... నేను చెబుతున్నది."

"దెబ్బతిన్న ఆడపిల్లను ఓదార్చడమా ఇది?" ఉక్రోషం ముంచుకొచ్చిందామెలో.

"కాదు, నీకు వాస్తవం తెలియాలిగా!"

"తెలియడం అంత అవసరమా?"

"నీకు అవసరం ఉన్నా, లేకపోయినా నాకు అవసరం!"

"నన్ను పెళ్లి చేసుకున్నప్పుడు మీకు తెలియదా శ్రీధర్‌కు, నాకు మధ్య ఉన్న సంబంధం?"

"తెలుసు."

"అయితే త్యాగం చేశారన్నమాట!"

"త్యాగం కాదు, కావేరీ! నువ్వు నాకు నచ్చావు. మీ నాన్నగారితో ఉన్న పరిచయం వల్లే మన పెళ్లి జరిగింది."

"నా అనుమతి గురించి ఆలోచించాలనిపించలేదా మీకప్పుడు?"

"అనిపించక కాదు ... నిన్నొదులుకోలేక!"

"అందుకే ఇప్పుడు ఇద్దరం



అనుభవిస్తున్నాముగా!" ఎరుపెక్కిన కావేరి కళ్లల్లో నీళ్లు నిలిచిపోయాయి.

"రిలాక్స్ కావేరీ...! నిన్నేడిపించాలని కాదు, నిజానికి నిన్ను అభినందించాలి ... ఎందుకంటే ... నీకు నచ్చినట్టు నువ్వు ఉండగలుగుతున్నావు చూడు ... అలా ఉండగలిగేవాళ్లంటే నాకిష్టం! నువ్వు శ్రీధర్‌ను ఎంత సిన్సియర్‌గా ప్రేమించావో ఇప్పుడు నాకర్థమవుతోంది. నీ ప్రేమలో ఉన్న సిన్సియారిటీకి నా అభినందనలు! మనస్ఫూర్తిగా అంటున్న మాటలే కావేరీ!"

"ఏ ఉద్దేశ్యంతో మీరంటున్నా ... కొన్ని మాటలు ఎదుటివాళ్లను బాధపెడతాయి. సాఫ్ట్‌గా ఆలోచిస్తున్నానని మీరనుకోవచ్చు. మీ భావాలు ఆధునికమైనవే కావచ్చు. మీరేమిటో మీకు మీరే బహిర్గతం చేసుకునే ప్రయత్నం కావచ్చు. అయినా ... మీ భావాల్ని నేను రిసీవ్ చేసుకునే పరిస్థితిలో ఉన్నానో, లేదో మీరు ఆలోచించడంలేదు!

"ఏదైనా ఒక బంధానికి కొత్త అర్థం వెతకాలనుకున్నప్పుడు కొన్ని విలువలు పాటించాలి. నేను మీకు దగ్గర కాలేనప్పుడు మీరేం చెప్పినా దానికి విలువ ఉండదు."

"విలువ అనేది నిజాయితీగా చెప్పడంపై ఆధారపడి ఉంటుంది, కావేరీ! నేను నమ్ముతోంది నాకున్న నమ్మకాన్ని ...! నీ ఆలోచనలు ఎప్పటికైనా ఒక లక్ష్యంవైపు నడుస్తాయన్న ఆశ ఉంది నాకు. నువ్వు ప్రయత్నించి చూడు ...!

"ఆకలి కడుపుకే కాదు, మనసుకూ ఉంటుంది. నీకు నువ్వుగా స్పందించే రోజుకోసం ఎదురు చూస్తాను! బై...!"

ప్రభాకర్ గదిలోనుండి వెళ్లిపోయాడు.

***

జీవితం చిన్నది. ఆలోచించడానికి మనకున్న పరిధి చాలా పెద్దది. ఎంత విశాలంగానైనా, ఇరుకుగానైనా ఆలోచించవచ్చు. పరిధులు లేని ప్రపంచాన్నే ఆలోచనల్లో బంధించవచ్చు.


కావేరి ఆలోచనలు సరిగ్గా అక్కడే చిక్కుకుపోయాయి. మనసును బంధించివేశాక ఆలోచనలకు ఎక్కడ స్పష్టత వస్తుంది? చాలా రోజుల తర్వాత ఆమె వేసుకున్న ప్రశ్న అది. ప్రభాకర్‌ని కలవాలనిపిస్తోందామెకు. ఒక గొప్ప

## అతను నాకు మంచిమిత్రుడు!

'కరీబ్' చిత్రంతో బాలీవుడ్‌లోకొచ్చిన నేహ కెరీర్‌కు అక్కడితో ఫుల్‌స్టాప్ పడింది. కారణం ఆ చిత్రం ఫ్లాప్ కావటమే. "కాని ఆ చిత్రంతో నా నటనను ఈ రోజుదాకా అందరూ ప్రశంసిస్తూనేవున్నారు. అప్పట్లే ప్రచారం సంగతి నాకు తెలీదు. కొత్త నటీమణులకు ఇచ్చే ప్రచారంతో వారి కెరీర్ బిల్డప్ అవుతుందని నేనెరగను" అంటున్న నేహ, మనోజ్‌బాజ్‌పాయి గురించి ఇలా చెప్పింది"నాకున్న మంచి స్నేహితుడతను. మా ఇద్దరికీ వేర్వేరు మిత్రులున్నారు, అందరం కలిసే తిరుగుతుంటాము. ఈ సంగతి జనానికి తెలీదు. ఈ వదంతుల వల్ల ఓ రకమైన ఏహ్యాభావం ఏర్పడుతూంది. అయినా ఈ మధ్య ఇలాంటివాటిని పట్టించుకోవటం మానేశాను. ఆరోగ్యంగా వుండాలంటే అంతేమరి! ఇంత చెత్తబుర్రలుంటాయనుకోలేదు జనానికి!" అయినా ఆ రంగం అలాంటిది మరి! — ఎన్.

# మేఘనతో మినీ ఇంటర్వ్యూ

ప్రముఖరచయితా, దర్శకుడూ గుల్జార్ 'షర్మీలీ' చిత్రంతో వాంప్‌గా అడుగు పెట్టి తరువాత హీరోయిన్‌గా పేరుపొందిన నటి రాఖీ - వీళ్ల పుత్రిక మేఘన. ప్రస్తుతం ఓ చిత్రానికి దర్శకత్వం నిర్వహించబోతున్నది. ఇంతకాలం తండ్రికి అసిస్టెంటుగా పనిచేసింది.



**గుల్జార్‌రాఖీల కుమార్తెగా ఎలా ఫీలవుతున్నావు?**

నా చిన్నతనంలో వాళ్లను గురించి అందరూ రకరకాలుగా మాట్లాడుకుంటుండేవాళ్లు. నాకు చాలా అవమానంగా వుండేది. అందుకే నేను గాసిప్ కాలమ్స్ చదివేదాన్ని కాదు. వారి కుమార్తెను కావటం నా అదృష్టం.

**ఈ నెల్లో పెళ్లి చేసుకోబోతున్నావు కదా, ఆ తరువాత డైరెక్షన్ మానేస్తావా?**

మా కాబోయే ఆయన దాన్ని గురించి నన్నేమీ అడగలేదు. అయినా పెళ్లయినంతమాత్రాన భర్తలు కూడా తాము చేస్తున్న ఉద్యోగాలు మానెయ్యాలని స్త్రీలందరూ అంటే పురుషప్రపంచం ఊరుకుంటుందా?

**కనీసం ఓ సారైనా నటించాలని లేదా?**

మా నాన్నగారొప్పుకుంటే అవకాశాన్ని జారవిడుచుకోను. కాని ఆయనొప్పుకోరని బాగా, కచ్చితంగా నాకు తెలుసు. అదే నా దురదృష్టం!

అయినా అలా ఎలా అనుకుందిట పాపం మేఘన? ఎస్.

వ్యక్తిత్వానికి మనసు విప్పి ఆహ్వానం పలకాలనిపిస్తోందామెకు.

ప్రభాకర్ హాల్లో కూర్చున్నాడు. ఏవో డాక్యుమెంట్లు తిరగేస్తున్నట్టున్నాడు. ఇంట్లో పనివాళ్లు కూడా లేరు. వదులుకుంటే ఇంకెపుడు దొరుకుతుందో ఈ అవకాశం? కావేరికి నిర్ణయం తీసుకోటానికి కొద్దిసేపే పట్టింది.

"మీ దగ్గర కూర్చోవచ్చా?"

"ఏమన్నా చెప్పాలా నాతో?"

"ఊఁ..." తలూపిందామె.

"ఏమిటి? ఇక్కడ నీకు నచ్చలేదా? నిలబడకు, కూర్చో!"

"దగ్గరగా కూర్చోవచ్చా?"

"ఆ హక్కు నీకెప్పుడూ ఉంది."

"నేను తెలివైనదాన్ని కాదు. జీవితం గురించి అసలు తెలియదు."

"ఇప్పుడేమైంది కావేరీ ...?"

"మీతో చాలా మొండిగా ప్రవర్తించాను. మిమ్మల్ని బాధపెట్టాను ... అవమానించాను ..."

"ఎందుకలా అనుకుంటున్నావ్?"

"మీరంటే నాకు చాలా ఇష్టం. నా గురించి మీకన్నీ తెలుసు. నాన్నగారు మీతో చెబుతుంటే విన్నాను. అప్పుడే భయం పట్టుకుంది మీరంటే. మన పెళ్లయ్యాక మీ రెలా రియాక్ట్ అవుతారో నాకు తెలియదు. నా గురించీ మీకు తెలియదు. అంటే నా గురించి చెప్పింది వినడం తప్ప, మనమధ్య పరిచయం లేదు. అందుకే ... ప్రతిక్షణం మిమ్మల్ని అవాయిడ్ చేస్తూ వచ్చాను. మీ రేమిటో తెలిసేదాకా నే ననుభవించిన టెన్షన్ అంతా ఇంతా కాదు.

"చిరుగాలిలా నా మనసు పరుగులు తీస్తోందిప్పుడు. ఆలోచనలన్నీ ఆశగా నన్ను చుట్టేశాయి. క్షమించమని మిమ్మల్ని అడగచ్చు. కానీ ... అడగను! నా మనసులో మిమ్మల్ని పూర్తిగా బంధించాలనుంది! కళ్లనిండా మీ రూపాన్ని నింపుకోవాలనుంది!" ఏడుస్తోందామె.

బేలతనం కరిగిపోతుంటే ... మనసు తడిసి ముద్దగా మారుతుంటే ....

ప్రభాకర్ గుండెలపై నెమ్మదిగా ఒదిగిపోయిందామె.

"కావేరీ ... !" ప్రేమగా, పిలిచాడు ప్రభాకర్.

ఆమె మౌనంగా రియాక్ట్ అయి మరి కాస్త అతనిలోకి ఒదిగిపోయింది.

ఎమోషన్స్ లేవక్కడ!

కోరిక లేదక్కడ!

రెండు మనసులు సేద తీరుతున్న అపురూప దృశ్యమది.

రెండు హృదయాలు ఊసులు చెప్పుకుంటున్న ముచ్చటైన కలయిక అది.

ఆమె కళ్లు తెరవలేదు! దాచుకున్న దృశ్యం ఎక్కడ కరిగిపోతుందోనని ....

ఆ క్షణం చాలనిపిస్తోందిద్దరికీ ...

ఎదురు చూసిన రోజు ... ప్రభాకర్ మనసు నిండిపోయింది ...

ఆ క్షణంలో అతనాలోచిస్తోంది ఒక్కటే ....

ఓ జీవితకాలం ఆమెకు అందించే - నమ్మకం గురించి! ■

